మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 20 మే 2024 | పేజీలు 8

## నేడు ఈ గ్రామంలో విద్యుత్ అంతరాయం

**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఐజా సబ్ డివిజన్ విద్యుత్ ఏఈ లు ఎన్. గోవిందు, నరేందర్ అయిజ గట్టు మండలం ఏఈ చిన్నయ్య, అలాగే మల్దకల్ మండలం ఏఈ బి దుర్గాప్రసాద్ లు పేర్కొన్నారు వివరాలు ఇలా ఉన్నాయి వివరాలు ఇలా ఉన్నాయి 132/ 33kv అయిజ సబ్టేషన్ నుండి వెళ్ళు 33KV అయిజ మరియు 33KV గొర్లఖాన్ దొడ్డి ఫీడర్ లలో 132/ 33kv గద్వాల్ సబ్టేషన్ నుండి వెళ్ళు 33KV బిజ్వారం ఫీడర్లలో రతుపవనాల రాకకు పూర్వం (వర్షాకాలం ముందు) చేయవలసిన మరమ్మత్తు పనులు చేపట్టుతున్నందువలన, అయిజ పట్టణ లోని రెండు 33/11KV విద్యుత్ సబ్టేషనలకు, గట్టు మండల పరిధిలోని 33/11 KV మిట్టదొడ్డి, గొర్లఖాన్ దొడ్డి సబ్ స్టేషన్లకు మరియు మందకల్ మండల పరిధిలోని బిజ్వారం,బూడిదపాడు మరియు గద్వాల మండల పరిధిలోని కాకులారం సబ్ స్టేషన్ లకు ఉదయం 7.00 నుంచి 10.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాం. పైన చెప్పిన సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అయిజ పట్టణం, బింగిదొడ్డి, జద్దొడ్డి, ఏకలాసపురం గ్రామాలకు, గట్టు మండల పరిధిలోని గొర్లఖాన్ దొడ్డి, ఆరగిద్ద, తప్పెట్ల మర్సు, మిట్టదొడ్డి, తుమ్మలపల్లి, ముచొనిపల్లి, చాగదోన గ్రామాలకు మరియు మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం, దాసరపల్లి, బూడిదపాడు, అమరవాయి గ్రామాలకు అలాగే గద్వాల మండల కాకులారం 33/11KV సబ్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ శాఖకు సహకరించాలని వారు కోరారు.



# ఉన్నత విలువలతో విద్యా ప్రమాణాలు.. సకల వసతులతో ప్రభుత్వ పాఠశాలలు.

- నియోజకవర్గంలో గురుకులలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- మంత్రి జూపల్లి కృష్ణ రావు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమరూర్ మరియు దగడ పల్లి ప్రభుత్వ పాఠశాల లను పర్యవేక్షించిన మంత్రి జూపల్లి కృష్ణ రావు మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను గురుకుల రెసిడెన్స్ స్కూల్ తరహాలో విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఈ రోజు నా స్వగ్రామమైన పెద్దదగడ మరియు నాకు విద్యను అందించిన పెద్దమరూర్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కార్యక్రమానికి శ్రీకారం చుట్టనన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం..రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అందులో భాగంగా అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణ రావు అన్నారు. పిల్లలకు నాణ్యత విద్యను అందించాలని అప్పుల పాలు అవుతున్న తల్లిదండ్రులు ప్రభుత్వ, స్థానిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి మధ్య తరగతి మరియు పేదవారు స్థాయిని మించి కార్పొరేట్ స్కూల్ లక్షల కు పైగా ఫీజులు కట్టి అప్పుల పాలు అవుతున్నారని ఉన్నత విద్యను ఉచితంగా అభ్యసించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయల కల్పనకు పటిష్ట చర్యలు చేపట్టామని, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సాధిస్తుందన్నారు ఆయా పాఠశాలలో నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నీచర్ అందించడం, పాఠశాలలు మొత్తం నవీకరించడం, మరమ్మత్తులు చేయడం, కిచెన్లు ఏర్పాటు, డైనింగ్ హాళ్లు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూంలు ఏర్పాటు చేయడం, డిజిటల్ విద్య వంటి వాటిని అమలు చేస్తోందన్నారు. విద్య, ప్రతి పేదవానికి ఉచితంగా అందాలని ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. **అదనంగా ఆరు గంటల విధ్యానందిచాలి :** అదేవిదంగా ప్రభుత్వ స్కూలు లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అదనంగా విద్యార్థులకు విధ్యానందిచాలని దానికి అర్హులైన విద్య వలేంటరీ లను నియమంచి విద్యను అందిచడమే కాకుండా విద్యార్థులకు ఉదయం టిఫిన్ సాయంత్రం పండ్లు ఇచ్చి విద్యార్థులకు ప్రోసత్సాహకంగా మరియు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం వచ్చే విదంగా చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ పెద్దదగడ ఎంపిటిసి పుశ్పవతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, చిదంబరం రెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, ఈదన్న యాదవ్, మాజీ సర్పంచ్ సురేందర్ సింగ్, రంజిత్ కుమార్, అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జూన్ 5, 6 న ఉచిత సర్జికల్ క్యాంప్

## నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోండి. డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జూన్ 5 ,6 తేదీలలో అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సర్జికల్ క్యాంపు అన్ని రకాల శస్త్ర చికిత్సలు (ఆపరేషన్లు) చేయడం జరుగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అచ్చంపేట నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఇట్టి సర్జికల్ క్యాంపులో అన్ని రకాల ఆపరేషన్లను పూర్తిగా ఉచితంగా చేయడం జరుగుతుందని పేద ప్రజలందరూ కూడా ఈ యొక్క సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ యొక్క సమాచారాన్ని కూడా నియోజకవర్గ ప్రజలందరికీ తమ తమకు తెలిసిన వారందరికి కూడా సమాచారం ఇచ్చి ఈ అవకాశం పేద ప్రజలందరూ ఉపయోగించుకునే విధంగా మన వంతు బాధ్యతగా సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి రవి నాయక్






**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ.వి.ఎం.లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఉన్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ అన్నారు. ఆదివారం పాలమూరు యూనివర్సిటీ వివిధ విభాగాల భవనాల్లో మహబూబ్ నగర్ పార్లమంట్ నియోజకవర్గం పరిధి లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈ.వి.ఎం.లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీస్ భద్రతను, సి.సి. కెమెరాల పనితీరును, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత కట్టుదిట్టంగా ఉండాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎం.ఎల్.సి. ఉప ఎన్నిక బ్యాలెట్ బాక్స్ లను భద్రపరచిన స్ట్రాంగ్ రూం లను,సి.సి. కెమెరాల పని తీరు,భద్రతా ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్ పరిశీలించారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
20 మే 2024

## అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అలంపూర్ అధ్యక్షుడిగా పులికల్ శశి వర్మ తేజ



**మేజర్ న్యూస్ ఐజ :** ఐజ మండలం పులికల్ గ్రామానికి చెందిన టి శశివర్ణ తేజని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆదివారం ఐజ పట్టణంలో స్థానిక అర్ అండ్ బి గెస్ట్ హౌజ్ పక్కన గ్రౌండ్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఏకగ్రీవంగా అలంపూర్ నియోజకవర్గం అధ్యక్షునిగా ఎన్నుకున్నారు అలాగే అన్ని మండలాలు కమిటీలు గ్రామ కమిటీలు సంఘం బలోపేతానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆలోచనలను ప్రతి విద్యార్థి దృష్టికి తీసుకెళ్లాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో మాచర్ల ప్రకాష్, మోజేష్, మరియు పులికాల్ అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు అశోక్, యం. యువరాజ్, పి. అనిల్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన బుడగ జంగం చంద్రమ్మ అనారోగ్య కారణంగా ఆరోగ్యం క్షీణించి మరణించడం జరిగింది వీరు నిరుపేదలైన కారణంగా జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ గారు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఏ చిన్న కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఏ కష్టం వచ్చినా స్పందిస్తానని వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి తక్షణమే స్పందించి మట్టి ఖర్చుల నిమిత్తము. ఆదివారం నాడు. కృష్ణయ్య పద్మమ్మ గార్లకు. 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపుల ఆంజనేయులు, అమీర్ పాష నతి కురుమయ్య . బంద్రవల్లే రాములు, కావలి చిన్న హనుమంతు, హరిజన్ జట్టి, హరిజన్ నర్సింలు రమేష్ గోపాల్ . జంగాల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 పదవ తరగతి బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం నిర్వహకులు ప్రశాంత్ శర్మ, గుండె రమేష్ గౌడ్ , ఖలిల్, రామకృష్ణ, ఆంజనేయులు, గణపతిల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. చాలా ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకుంటూ పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల, మహబూబ్‌నగర్ పదవ తరగతి బ్యాచ్ 2004-05




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మోడల్ బేసిక్ హైస్కూల్ నందు మే 19, 2024(ఆదివారం) రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో ముఖ్య అతిథిగా ప్రస్తుత స్కూల్ గౌరవనీయులైన HEAD MASTER M A BASITH sir Garu మరియు 2004-05 సంవత్సరపు ఉపాధ్యయులు అయిన శ్రీ కిషన్ గౌడ్(Rtd HM) గారు, శ్రీ రవీందర్ గౌడ్ గారు, శ్రీ ఆశీర్వాదం గారు, శ్రీ మాణిక్యప్రభు గారు, శ్రీ గోపాల్ గారు, శ్రీ అబ్దుల్ నబీ గారు, శ్రీమతి పెర్సిస్ గారు, శ్రీమతి దేబోరా గారు మరియు పూర్వ విద్యార్థులు అందరూ కుటుంబ సమేతంగా అందరూ కలసి వారి యొక్క చిన్న నాటి పాఠశాల జ్ఞాపకాలను. గుర్తు చేసుకునీ రోజంతా ఆనందంగా గడిపారు.

# పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంనేటికీ ఆదర్శం

### - సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి
### - డి ఈశ్వర్ సిపిఎం జిల్లా నాయకులు





**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** పెంట్లవెల్లి మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత నమ్మిన ఆశయం సిద్ధాంతం కోసం చివరిదాకా కమ్యూనిస్టు పార్టీ లో కొనసాగిన నిస్వార్థపరుడు నిరాడంబరుడు తన ఆస్తి మొత్తం ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ కోసం అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దున్నే వాడికి భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కావాలని తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాన్ని నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి గ్రామ స్వరాజ్యాలు నిర్వహించినటువంటి ఘనత ఆయనదని అన్నారు. ప్రజా పోరాటాలు కార్మిక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్ హనుమంతు, ఎల్ల గౌడు, తిమ్మ స్వామి, బాలస్వామి, సుల్గిరి లక్ష్మయ్య, రామకృష్ణ, ఖలీల్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు శివ లీల, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, శ్రీనివాసులు, మహేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత బెల్లం అమ్మకాలు చేస్తే పీడీ యాక్ట్ అమలు

### - డిసియంతో సహ నల్ల బెల్లం పట్టివేత- కేసు నమోదు - ఎక్సైజ్ సిఐ రమణయ్య



**లింగాల,మేజర్ న్యూస్ :** నిషేధిత నాటుసారాకు ఉపయోగపడే బెల్లం అమ్మకాలు చేస్తే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తూ కేసు నమోదు చేస్తామని ఎక్సైజ్ సిఐ రమణయ్య హెచ్చరించారు. ఆదివారం స్టేట్ టాస్క్ ఫోర్స్ హైదరాబాద్ బి టీమ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున రూట్ వాచ్ నిర్వహించారు. ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో శాయిన్ పేట గ్రామంలో 209 బస్తాలు అంటే 6270 కిలోల నల్ల బెల్లంతో ఒక డీసీఎంను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి బెల్లం తీసుకొస్తున్నట్లు సమాచారం అందడంతో దారి కాచి పట్టుకుని డీసీఎం తో సహా బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జూలూరి ప్రసాద్, వెంకటస్వామి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. సారా తయారీకి వాడే బెల్లం వ్యాపారాలు నిర్వహించిన, సారా తయారు చేసి క్రయ విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెల్కపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై జనార్ధన్, ఎస్సై బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలతో బీరప్ప స్వామి జాతర

## పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్,మేజర్‌న్యూస్( మే 19):బషీరాబాద్ మండల పరిధిలోని దామర్‌చేడ్ గ్రామంలో ఆదివారం బీరప్ప స్వామి దేవాలయం జాతర ఘనంగా జరిగింది. ఈ జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. బీరప్ప స్వామి దేవాలయం జాతరకు కురుమ,గొల్లవాలు మహిళలు,యువకులు బోనాలతో,డోలు చప్పులతో, పోతురాజు విన్యాసాలతో, నృత్యాలు చేస్తూ ఘనంగా బీరప్ప స్వామి మూడవ జాతర మహోత్సవానికి జరిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,నరేష్ వాల్మీకి,శ్రావణ్ కుమార్,నరేష్ చౌవాన్,పవన్ ఠాకూర్,కుర్వ నరేష్,పెద్ద కురుమ వెంకటయ్య,బీరప్ప గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

# పిడుగుపాటుతో ముగ్గురు మృతి

పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....యాలాల మండలం బెన్నూరు గ్రామానికి చెందిన గొల్ల వెంకటయ్య(62) గ్రామ సమీపంలో భార్య ఎల్లమ్మతో కలిసి పొలం పనులు చేస్తున్నాడు. మధ్యాహ్నం తరువాత ఉరుములతో కూడిన వర్షం పడింది. వర్షంతో పాటు పిడుగు పడడంతో వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందింది. భార్య ఎల్లమ్మ కొద్ది దూరంలో పనిచేస్తుండగా ఆమెకు ప్రాణాపాయం తప్పింది. అదేవిధంగా అదే మండలం జుంటుపల్లి గ్రామానికి చెందిన కొనింటి లక్ష్మయ్య(52), మంగలి శ్రీనివాస్(27)లపై కూడా పడడంతో వారు కూడా దుర్మరణం చెందారు. అదే విధంగా పెర్కంపల్లికి చెందిన తూక్య నాయక్‌కు పిడుగుపాటుతో తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలాలకు ఎఎస్ఐ రాజశేఖర్ చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పిడుగుపాటుతో ఒకే మండలానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచ లనంగా మారింది. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదచాయాలు నెలకొన్నాయి. మృతుడు మంగలి శ్రీనివాస్ ఇంటికి పెద్ద దిక్కుకావడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# కొంశెట్టిపల్లి చెరువులో జాలర్ల వలకు దొరికిన మొసలి



వికారాబాద్, మేజర్ న్యూస్ (మే19): వికారాబాద్ జిల్లా, మర్పల్లి మండలంలోని కొంశెట్టిపల్లి చెరువులో ఆదివారం రాత్రి చేపలు పట్టడానికి వెల్లిన జాలరుల వల లో మొసలి పడింది. దీంతో జాలర్లు మొసలి బందించారు. మొసలి ని బంధించి సురక్షిత ప్రాంతానికి తరలించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 19):ఘట్కేసర్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 2006-07 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 17 సంవత్సరాల తర్వాత ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో గల డిలైట్ ఫామ్ హౌస్ వేదికగా ఒకచోట కలుసుకున్నారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ ఆటపాటలు డాన్సలతో సందడి చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు జంగయ్య, హన్మంత్ రెడ్డి, సాయిరెడ్డి, విజయ సాయి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, విఠల్ కుమార్, వెంకటేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన దుకాణం యజమానికు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ భరోసా

దుకాణం యజమాని కృష్ణకు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడ వద్దని అన్ని విధాలుగా ఆదుకుంటామని స్పీకర్ ప్రసాద్ కుమార్ బాధితునికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ మంజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, నాయకులు రాఘవన్ నాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణలో 13వ బ్యాచ్ ప్రారంభం

- ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారిణి వీణ కంటే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,19): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, తూంకుంట మునిసిపాలిటీ దేవర యంజాల్ లోని ఎస్.సి.వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగ్ లో, యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో, ఈ నెల 17వ తేదీ నుంచి 13వ బ్యాచ్ ప్రారంభమౌతుందని , ప్రతి నెలలో ఈ శిక్షణ తరగతులు ఉంటాయని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారిణి వీణ కంటే తెలిపారు. ఈ మేరకు ఆమె వో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఇందులో టైలరింగ్, బ్యుటీషియన్, కంప్యూటర్, మొబైల్ సర్వీసింగ్, డొమెస్టిక్ ఎలక్ట్రిషియన్, సోలార్ టెక్నీషియన్, సి.సి.టి.వి. కెమెరా ఇన్ స్టాలేషన్, రిపేరింగ్ మొదలైన ట్రేడ్ లలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరములకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రము లో లేదా కంప్యూటర్ ఇన్ స్పెక్టర్ 7989405049 కు, బ్యూటీషియన్ ఇన్ స్పెక్టర్ - 8639498660కు, ఫ్యాషన్ డిసైన్ ఇన్ స్పెక్టర్ 7981766528 లకు సంప్రదించవచ్చన్నారు.

## సోమవారం నుంచి టెట్ పరీక్షలు...

# అన్ని ఏర్పాట్లు పూర్తి

- మే 20 నుంచి జూన్ 2 వరకు తెలంగాణలో టెట్
- రోజుకు రెండు సెషన్ల చొప్పున టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్
- రాష్ట్రవ్యాప్తంగా 80 కేంద్రాల్లో టెట్ పరీక్షలు
- ఈ ఏడాది టెట్ కు 2.86 లక్షల మంది దరఖాస్తు




తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాల్లో టెట్ నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలు సోమవారం (మే 20) నుంచి జూన్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.

ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఒక సెషన్... మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించనున్నారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ వెల్లడించారు.

టెట్ కు ఈసారి మొత్తం 2.86 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1కి 99,958 మంది దరఖాస్తు చేసుకోగా, పేపర్-2కి 1,86,428 మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలిసారిగా టెట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహిస్తున్నారు.

టెట్ కు హాజరయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ విధానం అమలు చేయనున్నారు. పరీక్ష ప్రారంభమయ్యే నిర్ణీత సమయం కంటే 15 నిమిషాల ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారు. అందుకే అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలి.

## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు...

# పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- బలహీనపడిన ఉపరితల ఆవర్తనం
- మూడ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు



ఛత్తీస్ గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు కొనసాగిన ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడ్రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది.

నేడు కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, అదే సమయంలో గరిష్ఠంగా 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది.

భద్రాద్రి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నల్గొండ, ములుగు, పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, యాదాద్రి, మహబూబాబాద్, నల్గొండ, జోగులాంబ గద్వాల్, హనుమకొండ, వరంగల్, వనపర్తి, నారాయణపేట, జనగామ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## అంగరంగ వైభవంగా

# శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి రథోత్సవం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే,19) : శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని గత మూడు రోజులుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం తెల్లవారుజామున శ్రీ రుక్మిణి పాండురంగ స్వామిని రథంపై గ్రామంలోని పుర వీధులలో ఊరేగించారు. భక్తులు నీళ్ళతో సాకలు పెట్టి మంగళహారతులు పట్టారు. ఈ రథోత్సవంలో గ్రామానికి చెందిన భక్తులు చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులు స్వామివారి పూజల్లో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.

## మృతుని తల్లిదండ్రులను పరామర్శించిన చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మహాబూబ్ నగర్ పట్టణంలో దారుణ హత్యకు గురైన శ్రీకాంత్ యాదవ్ తల్లిదండ్రులను ఆదివారం చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్ పరామర్శించి, మనోధైర్యమిచ్చారు. వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ యాదవ్ ఇటీవల పాలమూరులోని శ్రీ మల్లికార్జున వైన్స్ యాజమానులు చేసిన దాడిలో మరణించిన విషయం తెలుసుకున్న ఏసీపీ కిషన్, మృతుని గ్రామానికి వెళ్లి తల్లిదండ్రులు వెంకటేష్, వేంకటేశ్వరమ్మలను పరామర్శించి ఓదార్చారు. న్యాయపరంగా నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేస్తానని ఆయన కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## పిడుగు పడి పాడి ఆవు మూడు మేకలు మృతి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిజాంబాద్ గ్రామానికి చెందిన పెరుమాల లింగమయ్య అనే రైతు ఆదివారం తన వ్యవసాయ పొలంలో పాడి ఆవు మూడు మేకలను మేపుతుండగా ప్రమాదవశాత్తు పిడుగు పడి మృతి చెందాయి. దీంతో రైతు కుటుంబం ఉపాధి కోల్పోయి రోదిస్తున్నారు. ప్రభుత్వ పరంగా బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**1998-99 బ్యాచ్ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పెంట్లవెల్లి**



**మేజర్ న్యూస్ , పెంట్లవెల్లి :** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంలో వారి ఆనందానికి అవధులు లేవు 1998-99 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధిక మొత్తంలో 120 మంది విద్యార్థులు కలిసి చదువుకున్న వేళ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటరెడ్డి, అధ్యాపకులు శ్రీహరి, నారాయణ ,రాముడు వెంకటేశ్వరరావు, వెంకటరామిరెడ్డి వెంకట చలపతి, వెంకటస్వామి రామస్వామి, కనకాచారి, ఈశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్యాంసుందర్ కాంతారెడ్డి, వెంకటరామిరెడ్డి పి.ఈ.టి , ను పూర్వ విద్యార్థులు సన్మానించారు. సాయంత్రం వరకు సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థులు రమేష్, రమేష్ ముజీబ్, బి సుధాకర్, ఎం రాజు, గువ్వల భాస్కర్, సుల్తాన్ శాలి పాషా, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య గారి స్ఫూర్తి తో ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తాం.


**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల సింగారం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభను ఆదివారం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.దేష్యా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుందరయ్య చిన్నతనము నుండే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించిన గొప్ప నాయకుడని అన్నారు అసెంబ్లీలో 17 సంవత్సరాలు పార్లమెంటులో ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే ఎంపీగా కొనసాగిన సైకిల్ కు ఫైల్లు కట్టుకొని అసెంబ్లీకి పార్లమెంటుకు వెళ్లిన గొప్ప మహానాయకుడని కొనియాడారు. పార్లమెంటులో ప్రజల సమస్యలపై మాట్లాడుతుంటే అప్పుడున్నటువంటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ సుందరయ్య మాట్లాడిన ఉపన్యాసాన్ని వినేవాడని అన్నారు. సుందరయ్య అంటే పార్లమెంటులో ఎంతో గౌరవం ఉండేదని అన్నారు. సుందరయ్య కుల వివక్షత పై పోరాటం కొనసాగించాడు 1934లో వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసినాడని, కూలీలకు కూలి పెంచాలని తప్పుడు కొలతలు రద్దు చేయాలని పోరాటం చేసేవాడు అని అన్నారు నేడు అటువంటి నాయకులు చాలా అరుదు అని అన్నారు గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పరిపాలన కులం పేరు మీద మతం పేరు మీద రాజకీయాలు మాట్లాడుతున్నారని, మనుషుల మధ్యన వైశ్యామ్యాలను రెచ్చగొడుతున్నారని, ఆరోజు సుందరయ్య పార్లమెంటుకు సైకిల్ పైన పోతే ఈరోజు నరేంద్ర మోడీ ఆయన తిరిగి విమానం ఖరీదు నాలుగు వేల కోట్ల రూపాయల అని అన్నారు ప్రజాదానాన్ని ఎంత దుర్వినియోగం చేస్తున్నాడని, నరేంద్ర మోడీ ప్రజలంతా అర్థం చేసుకోవాలని అన్నారు. రాబోయే భవిష్యత్తు కాలంలో సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోయి ఎర్రకోటపై ఎర్రజెండా ఎగిరేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొల్లు చిన్నయ్య, చిన్న అంజనేయ, అంతయ్య, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే నా కుటుంబసభ్యులు

**- వారి శ్రేయస్సుకే మొదటి ప్రాధాన్యత - మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలే నా కుటుంబ సభ్యులు అని, వారి శ్రేయస్సు కే నేను ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మండలం పరిధిలోని కాశీంనగర్ గ్రామానికి చెందిన బీసం సతీష్ ఇటీవల మృతి చెందాడు. సతీష్ గ్రామంలో క్రియాశీల నాయకునిగా ఉండి బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అతని మరణం పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ ద్వారా వచ్చిన కార్యకర్తల రూ.2 లక్షల భీమా చెక్కు సతీష్ భార్య బీసం భానుప్రియ కు అందజేశారు. సతీష్ కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గొట్టెల పెంపకం దారుల మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నరేష్, దేవర్ల నరసింహ, జాత్రూ నాయక్, సంపత్ కుమార్, శంకర్ బి నాయక్, చందాపూర్ కురుమూర్తి, చిట్యాల రాము, గ్రామ నాయకులు రాము, మహేష్, తిరుపతి, మోతిలాల్, గోవిందు, చందు నాయక్, నరసింహ, వెంకటయ్య, నీలేష్, నాను నాయక్ తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో వీరభద్ర స్వామి జాతర, బండ్లు తిరుగుట.



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో కొలువు తీరిన వీరభద్ర స్వామి దేవాలయ జాతర మహెూత్సవాల్లో భాగంగా మొదటి రోజు అగ్ని గుండం రెండో రోజు జాతర, కార్యక్రమంలో ఎద్దుల బండి, గొర్రె పొటేళ్ళతో వివిధ రకాల వాహనాలతో దేవాలయం చుట్టూ బండ్లు తిరుగుట కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. రాత్రి సమయంలో సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించి భక్తులకు నాటక ప్రసిద్ధి గురించి ఉచితంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు యువత పాల్గొని వీరభద్ర స్వామి సేవలో నిమగ్నమై భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ప్రశాంతమైన వాతావరణం ఉండేవిధంగా చూసుకుని జాతర మహెూత్సవాలు విజయవంతం చేశారు.

## పనులను సకాలంలో పూర్తి చేయాలి డిఈఓ గోవిందరాజులు



**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలలో విద్య సంవత్సరం ప్రారంభం అయ్యేలోపు మంజురైనా పనులను పూర్తి చేయాలని డిఈఓ గోవిందరాజులు కంప్లెక్స్ హెచ్ఎంకు సూచించారు. ఆదివారం విపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాలను డిఈఓ సందర్శించారు. మండలంలోని మొత్తం 18పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికయ్యాయాన్నారు. ఎంపికైన పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు గాను మంజురైనా నిధులతో పనులను పూర్తి చేసి విద్యార్థులకు. ఉపాధ్యాయులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు. నీటిసంపు. విద్యుత్ కల్పన పనులను నాణ్యతగా జరిగేలా చూడాలన్నారు. పరిశీలన కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి యుగేందర్. లక్ష్మణ్ నాయక్. కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసరెడ్డి. సిఆర్పీ వెంకటేష్. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లలితమ్మ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని మైత్రి ఫంక్షన్ హాలులో 1989 -90 పదవ తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా చాలా సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, గత కొన్ని సంవత్సరాలుగా ఈ బ్యాచుకు చెందిన ఐదు మంది మృతి చెందడంతో వారికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. పలువురు విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనారోగ్యంతో ఉన్నవారికి లక్ష రూపాయల చొప్పున ఇద్దరికీ అందజేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో కూడా ఆర్థిక సాయం అందించేందుకు ముందుంటామని పూర్వ విద్యార్థులు మిత్రులందరికి అభయమించారు. పాత జ్ఞాపకాల నెమరు వేసుకుంటూ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రభాకర్, రవికుమార్, సురేందర్, పరమేశ్వర్, రమేష్ గౌడ్, జి సత్యం, సురేష్, నూర్ మహమ్మద్, హమిత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా రఘుబాబు



**నారాయణపేట, టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట 2024 - 25 వ సంవత్సరానికి గాను టౌన్ లైన్స్ క్లబ్ ఆఫ్ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికను స్థానిక సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు అయినటువంటి కే సుదర్శన్ రెడ్డి, గందె రవికాంత్, మధుసూదన్ రెడ్డి, క్లబ్ డైరెక్టర్లు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. వచ్చే సంవత్సరానికి గాను క్లబ్ అధ్యక్షుడిగా హుల్సూర్ రఘుబాబును, కార్యదర్శిగా మహేష్ గౌడ్ ను కోశాధికారిగా సంజీవరెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీకి క్లబ్ సభ్యులందరికి జనరల్ బాడీ సమావేశంలో పలువురు అభినందనలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జోన్ చైర్మన్ కృపాకర్ రెడ్డి, క్లబ్బు ప్రస్తుత అధ్యక్షులు సంపత్ కుమార్ ధరక్ ,సభ్యులు కోనా వెంకటేష్, రాము సింగ్ ,రామాంజనేయులు ,మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం ఆగదు

### - ఐజ అఖిల కమిటీ ఏకగ్రీవ తీర్మానం





**మేజర్ న్యూస్ అయిజ :** గత నెల రోజులుగా ఐజ పెద్ద వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి మరోసారి అఖిల పక్ష కమిటి సమావేశమైంది. ఈ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు మాట్లాడుతూ అఖిలపక్ష కమిటీ ఆందోళన చేపట్టిన తర్వాత కరెంట్ పోల్స్ పాతడం జరిగిందని, అప్రోచ్ రోడ్డు పనులు చేయడానికి పూనుకున్నా వేగవంతంగా పూర్తి చేయకపోతే వానాకాలంలో వచ్చే సమస్యలు దృష్టిలో పెట్టుకొని సమావేశం జరిగింది. అధికారులపై, కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకొస్తేనే పనులు జరుగుతున్నాయని, ఒత్తిడి తగ్గించరాదని, కమిటి అభిప్రాయ పడింది. అధికారులు, స్పందించకపోవడం వల్లే అఖిలపక్ష కమిటీ ఏర్పాటు అయిందని, ఈ అఖిలపక్ష కమిటీ ద్వారానే ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని, పార్టీలకతీతంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అయిజ బ్రిడ్జితో పాటు, అలాగే అయిజలో డిగ్రీ కళాశాల, రెవిన్యూ డివిజన్ కోసం కృషి చేయాలని కమిటి అన్నారు ముఖ్యంగా పులికల్ రోడ్డు కొరకు కూడా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అఖిల పక్ష కమిటి తీర్మానించింది. వచ్చే ఆదివారం 26-05-2024 రోజు ఫంక్షన్ హాల్లో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించి అయిజ మండల అఖిల పక్ష కమిటీ, పట్టణ కమిటి ఎన్నిక. తర్వాత గ్రామ కమిటీలు వేయాలని పేర్కొన్నారు.

## అన్నాసాగర్, ఉలిగుండం రోడ్డు మొత్తం గుంతలే...

### - ఏక్కడ కనిపించని బిటి రోడ్డు



**దామర గిద్ధ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లొకుర్తి, నర్సాపూర్, అన్నాసాగర్, ఉలిగుండం బిటి రోడ్ అధ్వాన్నంగా తయారైంది. నాసిరకంగా వేసిన రోడ్ కొద్ది రోజులలోనే కంకరతో తెలి స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధ్వానమైన రోడ్లపై ప్రయాణిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు పైపులైన్లు, కేబుళ్ల కోసం తవ్విన రోడ్లను సకాలంలో పునరుద్ధరించకపోవడంతో చాలాచోట్ల దారులు అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడ పడితే అక్కడ గుంతలు పడినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిరుజల్లులు కురిస్తే రోడ్ మొత్తం చెరువులతలపిస్తుంది.. అలాంటిది భారీ వర్షం పడిందంటే ఇక సముద్రాన్ని తలపించేలా ఉంటోంది.చిన్నపాటి వర్షం పడితే ఆ గోతుల్లో నీరు చేరి చెరువు నిండుతుంది. దీన్ని గుర్తించని డ్రైవర్లు చిన్నచిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమేనని అంటున్నారు. కాగా.. ఇట్టి గ్రామ రోడ్లు మరింత నరకంగా మారుతున్నాయి. రోడ్లపై గుంతలు తవ్వడంతో వాహనదారులు, పాదాచారులకు తిప్పలు తప్పడం లేదు. లెక్కలేనన్ని గోతులపై గతిలేక ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నాయి. దీంతో భారీ వర్షం పడగానే రోడ్లన్నీ గుంతలుగా మారుతున్నాయి. ఇక్కడ రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశం వుందని, ప్రాణనష్టం జరుగకముందే చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు , ప్రయాణికులు కోరుతున్నారు.

## తమలపాకు తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు




**గద్వాల /మేజర్ న్యూస్:** తమలపాకులో ఎన్నో ఆరోగ్య లక్షణాలున్నాయి. అందుకే తమలపాకును పాన్ రూపంలో, తాంబూలం రూపంలో తీసుకుంటారు. ఈ పాన్‌ను గానీ, తాంబూలాన్ని గానీ భోజనం చేసిన తర్వాత తీసుకుంటే చాలా మంచిది. ఎందుకంటే తమలపాకు మంచి జీర్ణకారిగా పనిచేస్తుంది. అందుకే శుభకార్యాల్లో భోజనం తర్వాత తాంబూలం ఇస్తారు.తమలపాకులో ఎన్నో ఆరోగ్య లక్షణాలున్నాయి. అందుకే తమలపాకును పాన్ రూపంలో, తాంబూలం రూపంలో తీసుకుంటారు. ఈ పాన్‌ను గానీ, తాంబూలాన్ని గానీ భోజనం చేసిన తర్వాత తీసుకుంటే చాలా మంచిది. ఎందుకంటే తమలపాకు మంచి జీర్ణకారిగా పనిచేస్తుంది. అందుకే శుభకార్యాల్లో భోజనం తర్వాత తాంబూలం ఇస్తారు. రకరకాల వంటకాలను ఆరగించిన అతిథులు అజీర్తితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశమే ఈ సంప్రదాయం వెనుకగల కారణం. అయితే తమలపాకును తాంబూలం రూపంలో తీసుకోవడం కంటే.. దాన్ని మరిగించిన నీటిని తాగడంతో ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రయోజనాలు.. పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి 7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

# సాహిత్య విమర్శలో నిష్పాక్షిక విశ్లేషణ పెరగాలి

## సారస్వత పరిషత్తు అధ్యయన శిబిరంలో వక్తలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలుగు సాహిత్య విమర్శలో నిష్పాక్షికమైన విశ్లేషణ పెరగాలని వక్తలు అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సాహిత్య విమర్శ అధ్యయన శిబిరం జరిగింది. తెలంగాణ వివిధ ప్రాంతాల నుంచి ఈ శిబిరంలో పాల్గొన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన రోజంతా జరిగిన శిబిరంలో పలువురు విమర్శకులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగాలు చేశారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రాచీన కాలం నుంచి తెలుగు భాష, సాహిత్య పరిణామ వికాసాల్లో సాహిత్య విమర్శ ఎంతో ప్రాధాన్యం వహించిందన్నారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎస్వీ రామా రావు ప్రధానోపాన్యాసం చేస్తూ 1875 సంవత్సరంలో కందుకూరి వీరేశలింగం రచించిన విగ్రహ తంత్ర విమర్శనము అనేది మొట్టమొదటి విమర్శా గ్రంథం అని అన్నారు. అప్పటినుంచి నేటి వరకు వెలువడిన పలు విమర్శా గ్రంధాలు, విమర్శకులను గురించి వివరించారు. ప్రాచీన సాహిత్యంలో విమర్శ పలు రూపాల్లో ఉందని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య మసన చెన్నప్ప వివరించారు. విమర్శ, వ్యాఖ్యానం ,సమీక్ష, సాహిత్య చరిత్ర,పరిశోధన ల మధ్య భేద సాదృ్యాఎశ్యాలను గురించి తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి ప్రసంగించారు. విమర్శ ధోరణుల గురించి ఎమ్మెస్కో బుక్స్ సంపాదకులు డాక్టర్ డి. చంద్రశేఖరరెడ్డి ,ఆధునిక సాహిత్య విమర్శ వికాసం గురించి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ వి.త్రివేణి ప్రసంగించారు. విమర్శరీతుల గురించి సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సి. మృాఎణాళిని వ్యాసం పంపించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు.

# 'భారత్ ఆర్ట్స్'అన్నమయ్య నృత్యహేళ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః భారత్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు లలితారావు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో అన్నమాచార్య 616వ జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి.అభినవ నర్తకి అవార్డు, గాన శిఖరం అవార్డు, నాట్యకౌస్తుభ అవార్డు, గాన కిరణం అవార్డులను ప్రదానం చేసారు.నృత్యగురువులు-ప్రసాద్,నవ్య,జోసఫిన్,ఫనీల్,లక్ష్మిశ్రీ.ప్రియాంక,సాయి ఃశివాని,మౌనిక శిష్యబృందం ఈ నృత్యహేళలో సందడి చేసారు.కోలేటి దామోదర్ గుప్త(మాజీ ఛైర్మెన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్),డా.పసుమర్తి శేషుబాబు,చిరలేఖ అనిల్ ఆనంద్, డా.పద్మిని నాగులపల్లి,జేఎల్ శ్రీనివాస్.పద్మజ,లక్ష్మిసుచరిత,లక్ష్మిపూజ,స్వప్న-లతో పాటు మొత్తం 33మందికి పైగా నృత్యగురువులు అతిథులుగా పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన పదో తరగగతి విద్యార్థికి సన్మానం

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సీబీఎస్సీ పది ఫలితాల్లో ఉత్తమ ఫలితం సాధించిన అన్ను సాయి భీమేశ్వర రెడ్డి ని బిజెపి జిల్లా స్పోక్స్ పర్సన్ కొలన్ సత్యనారాయణ సన్మానించారు. అన్ను జ్యోత్స్న, మల్లారెడ్డి కుమారుడు అన్ను సాయి భీమేశ్వర రెడ్డి ఎల్బి నగర్ బిర్లా ఓపెన్ మైండ్ లో సీబీఎస్సీ పది 2023-2024 ఏడాది లో చవిది ఫలితాల్లో 96.2% సాధించడం తో ఆదివారం జుబ్లిహిల్స్ లో బిజెపి జిల్లా స్పోక్స్ పర్సన్ కొలన్ సత్యనారాయణ విద్యార్థిని అభినందించి సన్మానించి అభినంది ంచారు. ఈ సందర్భంగా విదార్ది తల్లిదండ్రులను కూడా కొలన్ అభినందించారు.

# వెంకటగిరి లో ఆర్ఆర్ మొబైల్స్ ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్థానిక యువకుడు రాహుల్ పటేల్ వెంకటగిరి లో ఆర్ఆర్ మొబైల్స్ ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగాలకోసం చూడకుండా స్వశక్తి తో ముందడుగు వేసి సొంతంగా వ్యాపారం ప్రారంభించి అభివృాఎద్ధి చేసి తద్వారా పలువురికి ఉపాధి కల్పించడానికి తనవంతు కృాఎషి చేస్తానని రాహుల్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యూసఫ్ గూడ, జుబ్లీహిల్స్ కి చెందిన బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు, స్థానిక ప్రముఖులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొని రాహుల్ పటేల్ ని అభినందించారు.



# 'తెలంగాణ కళాజాగృతి' పురస్కారాల కోసం..ఎంట్రీలకు ఆహ్వానం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్,శ్రీమహతి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సాంస్కృతిక సంబరాల సరాగాలు-'నృత్యార్చన'కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 31లోపు నృత్యగురువులు, నృత్యకళాకారులు/గాయనీ గాయకులు తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు పద్మవెంకటేశ్- 93471 71588(తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్,అధ్యమక్షులు) /యం.రామదాసు- 94908 66302 లను సంప్రదించాలని కోరారు. నృత్యతరంగిణి-నృత్యార్చన, స్వరకోకిల-సంగీత సరాగాలు అవార్డులను ప్రదానం చేస్తామన్నారు.

# మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు స్పందించాలి

## చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎన్ హెచ్ ఆర్ సి , డబ్లు ఈ సి నేషనల్ చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో మీనాక్షి ఫంక్షన్ హాల్లో సంస్థ ఐడి కార్డుల పంపిణీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ సంస్థ సభ్యులను ద్దేశించి మాట్లాడుతూ... మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్,కోశాధికారి విలాసాగరం త్రివిక్రమ్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షుడు సంపేట సుధాకర్,రెండు రాష్ట్రాల ఇంచార్జి గురూజీ సింగపూర్ శ్రీను,సెక్రెటరీ కుమ్మరి సంపత్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతకట్ల రవి,మహిళా వింగ్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి,ఎస్సి సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు విన్నకోట గోవర్ధన్,ములుగు జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్,సభ్యులు ఖాదర్ పాషా,మల్యాల నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆటమ్న సెలూన్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హెయిర్ బ్యూటీ నెయిల్ సర్వీసులను సరి కొత్తగా అధిస్తూకస్టమర్స్ ను ఆకట్టుకుటున్న ఆటమ్న సెలూన్ ను చందానగర్ వాసులు కోసం అందుబాటులోకి తెచ్చింది. నగరంలోని చందానగర్ లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఆటమ్న సెలూన్ బిసినెస్ హెడ్ శ్రీధర్ బాబు కలసి ప్రారంభించారు. ఆటమ్న సెలూన్ నిర్వహకులు బిసినెస్ హెడ్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ హెయిర్ బ్యూటీ, బ్రైడల్ నెయిల్ ఆర్ట్ వంటి అన్ని సర్వీసెస్ ను ఎక్స్పర్ట్స్ తో అందిస్తున్నాం కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా ప్రైజ్ క్వాలిటీ సర్వీస్ దృాఎష్టిలో పెట్టుకొని ఓపెన్ చేశామని తెలిపారు.

# హరిప్రసాద్ మరణం బిఆర్ఎస్కి తీరని లోటు

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్ పేట్,మేజర్న్యూస్ : హరి ప్రసాద్ మృతి చాలా బాధాకరం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. అమీర్ పేట లోని బుద్దా నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవల ఆకస్మికంగా మృాఎతి చెందారు. ఆదివారం. వివేకానంద కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన దశదిన కర్మకు హాజరై హరిప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు ఎంతో ఉత్సాహంగా హాజరయ్యే హరిప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, హరిసింగ్ తదితరులు ఉన్నారు.



# అన్ని ధానాలకన్నా అన్నదానం గొప్పది

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

తాండూరు,మేజర్‌న్యూస్(మే 19):అన్ని దానాలకన్న అన్నదానం మహా గొప్పదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో గొప్ప విషయమని ప్రతిఒక్కరు సేవ కార్యక్రమం చెప్పాట్టడానికి ముందుకు రావాలని కోరారు. తాండూరు పట్టణంలో ఆదివారం నాడు ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్,ఇంటర్నేషనల్ వైశ్య పెడరేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.పేదలకు సేవ చేయడమే మహా భాగ్యం అని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:డాక్టర్ సంపత్ కుమార్,పురుషోత్తం రావు,ప్రభాకర్ గౌడ్,వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న బోనాలు



పూజలు చేస్తున్న గ్రామస్తులు, నాయకులు.

చేవెళ్ల, మేజర్ న్యూస్(మే 19):చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో ఆదివారం మల్లన్న బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలను అందంగా ముస్తాబు చేసి గ్రామంలో పురవీధుల్లో బోనాల ఊరేగింపు చేపట్టి మల్లన్న స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. బోనాల ఉత్సవాలకు చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి హాజరై మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు రవీందర్ గౌడ్, అంజయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.



బోనాల ఊరేగింపు.

# రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

## యువ 24 ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 19): ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని యువ 24 ఫౌండేషన్ సభ్యులు సురేశ్‌గౌడ్, నరేశ్‌గౌడ్ తదితరులు అన్నారు. ఆదివారం కొడంగల్ మండలంలోని రావుల్‌పల్లి గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రమాదాల్లో గాయపడిన, తీవ్ర రక్తస్రావం అయిన వారికి, శస్త్ర చికిత్స సమయంలో శరీరంలో తగినంత రక్తం లేని వారికి రక్తం అత్యవసరం అవుతుందన్నారు. ఒక రక్తధాత ఒకసారి ఇచ్చే రక్తం ఐదుగురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తదాన శిబిరంలో 114 యూనిట్ల రక్తాన్ని సేకరించి సెంట్రల్ బ్లడ్ బ్యాంకు నారాయణపేట, వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యురాలు వాణి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి అత్యవసర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణధాతలుగా నిలవాలన్నారు. రక్తాన్ని దానం చేసేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రక్తదాన శిబిరంతో సేకరించిన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుకు అందించిన యువ 24 ఫౌండేషన్ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి, చెన్‌బసరెడ్డి, రాజ్‌కుమార్, ఫౌండేషన్ సభ్యులు క్రిష్ణయాదవ్, నాగేశ్, అఖిల్‌గౌడ్, కలారి రమేశ్, దేవి మహారాజ్, ఆనంద్, రమేశ్‌గౌడ్, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.



ఫౌండేషన్ సభ్యులకు సర్టిఫికేట్‌లు ఇస్తున్న వికారాబాద్ జిల్లా బ్లడ్ బ్యాంకు సిబ్బంది

# యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో ఎదగాలి

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి భూమొళ్ల కృష్ణయ్య
- కొత్తగడిలో రాయల్ కార్ ఏసీ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన కృష్ణయ్య

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే19):యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా,స్వయం ఉపాధితో ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి భూమొళ్ల కృష్ణయ్య తెలిపారు.ఆదివారం ఆయన వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగాడిలో రోడ్డులో తన మిత్రుడు వసీం బాబా ఏర్పాటుచేసిన రాయల్ కార్ ఏసి సర్వీస్ సెంటర్, రెండవ బ్రాంచ్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, తన తెలివిని ఉపయోగించి యువకులు స్వయం ఉపాధితో ఎదగాలని అన్నారు. తన మిత్రుడు ఎండి. వసీం బాబా స్వయం ఉపాధి లో భాగంగానే ఒక జిమ్ ను మరియు ఎన్నెపల్లిలో సంఘం లక్ష్మీబాయి రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా రాయల్ కార్ ఏసీ సర్వీస్ సెంటర్ మొదటి బ్రాంచ్ ని ఏర్పాటు చేసి, వికారాబాద్ పట్టణ కారు యజమానులకు , పరిసర ప్రాంత కారు యజమానులకు, ఒక మంచి ఏసీ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసి సర్వీస్ ను అందించడం చాలా మంచి పరిణామం అన్నారు.అలాగే తన సర్వీస్ కు వస్తున్న ఆదరణను, ఇంకా విస్తృత పర్చాలని కొత్తగడి రోడ్డులో ఎక్కువ ఆటోమొబైల్ కార్ సర్వీస్ సెంటర్స్ ఉన్నందున, తను రాయల్ కార్ ఏసి సర్వీస్ సెంటర్ రెండవ బ్రాంచ్‌ని ప్రారంభించడం జరిగిందన్నారు. కారు యజమానులు ఎవరికైనా ఏసీ సమస్య వస్తే వికారాబాద్ లో గల రాయల్ కార్ ఏసి సర్వీస్ సెంటర్ ను, ఆశ్రయించాలని వసీం బాబా కార్లకు తక్కువ ధరలకే మంచి ఏసీ సర్వీస్ ను అందిస్తున్నాడని, తన సేవలను కారు యజమానులు, డ్రైవర్లు , ఉపయోగించుకోవాలని కోరారు. మిత్రుడు ఎండి వసీం బాబా స్వయం ఉపాధి తో ఎదగడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.సుభాష్ ,హెచ్.రాహుల్, మహేష్, ఖలీం హేతేశం,తదితరులు పాల్గొన్నారు.




కారు ఏసీ దుకాణాన్ని ప్రారంభిస్తున్న కృష్ణయ్య.

# 'పంట కొనుగోలు' డైలీ సీరియల్‌ను తలపిస్తుంది

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డిలి
- వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో తూకం కంటాలని అందజేత



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 19):ఎన్నికల సమయంలో సంఘటితమైన ఓటు బ్యాంకు రూపంలో కనిపించే రైతులకు కల్లబొల్లి మాటలు మొసలి కన్నీరు కార్చే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం రైతులను నట్టేట ముంచడంలో ముందుంటుంది అని ఏనుగు సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ తాడూరి శ్రీనివాస్ తో కలిసి ఎదులాబాద్ లోని వడ్ల కొనుగోలు సెంటర్ ను సందర్శనలో వడ్ల కొనుగోలు కొరకు కాంటాలు,సంచులు,లిఫ్టింగ్ కొరకు కార్మికులు కొరత వంటి అంశాలను రైతులు వారి దృష్టికి తీసుకువచ్చారు... ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పంట కొనుగోలు విషయంలో మద్దతు ధర,కూలీల చార్జీలు,సంచుల సరఫరా దగ్గర నుండి ఆకరికి సూది డబ్బడం వరకు అన్ని సమకూర్చుతున్న ప్రైవేటు దళారులకు లబ్ది కొరకు ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న జాప్యం వల్ల రైతుల శ్రమ మొత్తం వర్షార్పణం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి అని, ఇప్పటికైనా దళారుల పక్షాన కాకుండా ప్రజల పక్షాన నిలిచి పంట కొనుగోళ్లను వేగవంతం చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.అదే సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాల్లో తూకం కాంటాల కొరత విషయంలో తక్షణమే స్పందించి వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2 తూకం కంటాలను కొనుగోలు చేసి ఏనుగు సుదర్శన్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతులు స్పందిస్తూ ఇంతకు పూర్వం 4 కాంటాలను అందించి ఇప్పుడు మరలా 2 కంటాలను కొనుగోలు చేసి ఇచ్చిన వైఎస్ఆర్ నిజంగా ప్రభుత్వం లాంటి పెద్ద వ్యవస్థలు తమ సమస్యల పట్ల విఫలం అయిన చోట ప్రత్యామ్నాయ వ్యవస్థగా మారి సహాయం చేయడం తాము ఎల్లపుడూ మార్చిపోమని పేర్కొన్నారు.

## డిండి చింతపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డిండి చింతపల్లి గ్రామంలో నేటి నుండి 28వ తేదీ వరకు గ్రామానికి చెందిన ఇందుర్తి కుటుంబం శంకర నేత్రాలయ కంటి ఆసుపత్రి చెన్నై వారి ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ కంటి పొర శస్త్ర చికిత్స శిబిరమును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇందుర్తి హనుమంత్ రెడ్డి తెలిపారు. ప్రపంచ స్థాయి అత్యాధునిక మొబైల్ వాహనంలో కంటి ఆపరేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన యాదవ సంఘం నాయకులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘానికి జరిగిన ఎన్నికల్లో రెండవసారి అధ్యక్షుడిగా చవ్వ మోహన్ కుమార్ యాదవ్ గెలిచినందుకు జిల్లా గొర్రెల కాపరుల సంఘం సహకార యూనియన్ పెండెం కురుమూర్తి యాదవ్ అధ్యక్షతన జిల్లా డైరెక్టర్లు జిల్లా డీఎస్‌బీసీయు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు , డైరెక్టర్లు మాట్లాడుతూ న్యాయవాదులతో పాటు ఇతర వర్గాల వారికి కూడా ప్రజలకు న్యాయ సహయ అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్రయ్య యాదవ్, జిల్లా డైరెక్టర్లు నాగేంద్రం యాదవ్, కొల్లంపల్లి యాదవ్, రాంచందర్ యాదవ్ , రాజశేఖర్ యాదవ్, కుర్వ రాజేష్, బాగన్న యాదవ్, పరుశురాం యాదవ్, అజ్జకోలు నరసింహ్మా, అల్వాల భీమన్న తో పాటు వనపర్తి 31వ వార్డు కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ , శివ నారాయణ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని తల్లిదండ్రులను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పట్టణంలో దారుణ హత్యకు గురైన శ్రీకాంత్ యాదవ్ తల్లిదండ్రులను ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించి, మనోధైర్యమిచ్చారు. వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం బలిదుపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ యాదవ్ ఇటీవల పాలమూరులో సాయి మల్లికార్జున వైన్స్ యాజమానుల దాడిలో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి గ్రామానికి వెళ్లి తల్లిదండ్రులు వెంకటేష్, వేంకటేశ్వరమ్మ లను పరామర్శించి ఓదార్చారు. న్యాయపరంగా పోరాడి నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ ఎంపీపీ దయాకర్, పార్టీ అధ్యక్షులు వేణు, సురేష్, మహేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## రేమద్దులలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి




**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య అందించిన సేవలను పలువురు కొనియాడారు, కార్యక్రమంలో నాయకులు భగత్, వెంకటయ్య, వెంకటయ్య, కాజా, భాస్కర్, కోదండరాములు, నిరంజన్, చంద్రశేఖర్, భాస్కర్ గౌడ్, బాల్ రెడ్డి, శాంతయ్య, చిన్న నిరంజన్, అన్నె బిచ్చయ్య, రాజు, ఈశ్వర్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నేత సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతకు ఘనమైన నివాళులు

### - నిరాడంబరతకు నిలువెత్తు సాక్ష్యం సుందరయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నేటి తరం రాజకీయ నాయకులు సుందరయ్య జీవితాన్ని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని రాజకీయ రంగంలో ఆదర్శవంతమైన నేతగా సుందరయ్య నిలిచారని ప్రజాప్రతినిధిగా సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లి తన నిరాడంబరతను చాటుకున్నారని తెలిపారు. 1913 సంవత్సరం మే 1న నెల్లూరు జిల్లా అలగానిపాడు లోజన్మించిన సుందరయ్య చిన్నతనంలోనే కమ్యూనిస్టు ఉద్యమాల వైపు ఆకర్షితుడై పేదల కోసం అలుపెరగని పోరాటం చేశాడని ధనిక కుటుంబంలో పుట్టి పెరిగినా జీవితాంతం కమ్యూనిస్టు ఆచరణతో ఉండటం ఆయన సొంతమని, ఆశయంపై అచంచల విశ్వాసంతో ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా ఆ పరీక్షలకు తట్టుకొని పేద ప్రజల కోసం నిలబడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశంలో విప్లవ సాధనకు మార్గాన్ని వ్యూహాన్ని నిర్దేశించిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి పోరాడిన యోధుడు సుందరయ్య అని అన్నారు. కుల మతాలతో రాజకీయం చేస్తున్న నేటి సమాజంలో ప్రజాసేవకు కులం అడ్డు రాకూడదు అనే ఉద్దేశంతో సుందర రామిరెడ్డి అనే పేరును సుందరయ్యగా మార్చుకుని పేద ప్రజలతో మమేకమై పోరాటాలు నడిపిన పేదల బంధువు అని అన్నారు. రైతాంగ ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు, వ్యవసాయ కూలీల కు గిట్టుబాటు కూలి కోసం అనేక ఉద్యమాలు నడిపిన పోరాట యోధుడు అని తెలిపారు. 1985 మే 19వ తేదీన పుచ్చలపల్లి సుందరయ్య మరణించాడని భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన చూపిన మార్గంలో నేటి తరం కమ్యూనిస్టులు సుందరయ్య ఆశయాల సాధన కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాటాలు చేయాలని సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలు నడపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ, వెంకటస్వామి తో పాటు ధరూర్ మండల నాయకులు నరసింహులు, గోవిందు, చిన్న గోవిందు, దేవదాసు, తిమ్మప్ప, ఆంజనేయులు, మోష, దుబ్బన్న, రంగస్వామి, మునిసిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన జగత్‌పల్లి గ్రామ యువకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన యువకులు ఆదివారం పెద్ద ఎత్తున బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో పదేళ్లలో జరిగిన అభివృద్ధి పాలన, సుస్థిర పాలనకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత బిజెపిలో చేయడం జరుగుతుందని దేశ ప్రజల ఆశీస్సులతో జూన్ 4వ తేదీన రాబోయే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో 400 పైగా ఎంపీలతో మూడోసారి కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడనుందని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి 14 ఎంపీ స్థానాల్లో విజయభేరి మోగించనున్నదని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టనున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్త బోయ బాలరాజు , అస్కాని అశోక్ సాగర్ , బోడి ఆనంద్ , నగరి యాదగిరి , మది గట్ల యాదగిరి , నక్క శ్రీకాంత్ , సుగురు రవి , నగరి భాస్కర్ , చెవ్వ అనిలు , చెవ్వ తిరుపతి , కావాలి రాకేష్ , తోకలే ప్రవీణ్ , గుమ్మడం శశి , యాదగిరి చందు , కావలి రాజు , భాను సాగర్ , కార్తీక్ మండల చెవ్వ చందు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రామన్ గౌడ్, జిల్లా కోశాధికారి , మండల ఇంచార్జ్ బాశెట్టి శీను, పెద్దమందడి మండల అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి రాము, జిల్లా ఉపాధ్యక్షులు బి. కుమారస్వామి, జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్ది రాజు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నాయుడు, బి.వెంకటేష్, యువమోర్చ నాయకులు విష్ణువర్ధన్, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు విజయవంతం



**పానగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మహ్మదాపూర్ గ్రామంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు విజయవంతం అయ్యాయి. బండలాగుడు పోటీలను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. బండలాగుడు పోటీలలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన లెంకలు పోటీపడ్డాయి. అంతకుముందు మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పగడాల శ్రీనివాస్, ప్రముఖ కాంట్రాక్టర్ మోడల తిరుపతయ్య సాగర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాధగౌని కుమార్ గౌడ్ విపనగండ్ల మండల కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కేతేపల్లి రవి, వెంకటేష్ నాయుడు, జయరాములు సాగర్ నాయకులు గోవర్ధన్ సాగర్ తదితరులు వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరభద్రుడు ఉత్సవాలకు వచ్చిన భక్తుల కోసం ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు మండలాలు పోటీల్లో విజయం సాధించిన లెంకలకు దాతలు అందించిన నగదు ప్రోత్సహకాన్ని నిర్వాహకులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వేసవికాలంలో నిర్వహించే ఇంగ్లీష్ గ్రామర్ కమ్యూనికేషన్ తరగతులను విద్యార్థులు ఇంగ్లీష్ భాష పై పట్టు సాధించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో విశ్వ వాణి గ్రామాభివృద్ధి సంఘం జన విజ్ఞాన వేదిక సహకారంతో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ ఇంగ్లీష్ గ్రామర్ కమ్యూనికేషన్ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ తరగతులు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు మునుముందు ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన వారికి సహకరిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులకు చిన్నారెడ్డి నగదు ప్రోత్సాహక గు బహుమతులు అందజేస్తూ బాగా చదువుకొని రాణించాలని కోరారు అంతకు ముందుకు గ్రామ పెద్దలు ప్రజలు చిన్నారెడ్డి ని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కార్యనిర్వాకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757